18వ వసంతంలోకి..

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

ప్రకాశం | బాపట్ల

సోమవారం 30 సెప్టెంబరు 2024 పేజీలు 8

# గిరిజనుల అభివృద్ధికి పెద్దపీట

### అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు
### అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం డైమాండ్ జూబ్లీ సంబరాలు
### అతిథులుగా హాజరైన మంత్రి స్వామి, ఎమ్మెల్యే దామచర్ల







ఒంగోలు, మేజర్‌న్యూస్ : గిరిజనుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలా వీరాంజనేయ స్వామి అన్నారు. ఒంగోలు నగరంలోని అంబేద్కర్ భవనంలో ఆదివారం అఖిలభారత గిరిజన ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన డైమండ్ జూబ్లీ ఉత్సవాలకు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు, జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్‌తో కలిసి మంత్రి పాల్గొన్నారు. కార్యక్రమానికి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బాలాజీ నాయక్ అధ్యక్షత వహించారు. ముందుగా అంబేద్కర్ భవన్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి హాజరైన అతిథు లను సత్కరించారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులున్నా ప్రభుత్వం ఒకటో తేదీ గుర్తుండేలా ఉద్యోగులందరికీ జీతాలు ఇస్తున్నట్లు చెప్పారు. అర్హులైన పేదలందరికీ ఒకటో తేదీన పెన్షన్ అందిస్తున్నా మన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి గిరిజనులపై ప్రత్యేక శ్రద్ధ ఉందని, అందువల్లనే 50 సంవత్సరాలకే పింఛన్ ఇచ్చే పథకాన్ని గతంలో ప్రారంభిం చారన్నారు. అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం 60

మిగతా 3లో

# స్వర్ణలో మెగా వైద్య శిబిరం సక్సెస్

**రమేష్ హాస్పటల్, నోవా అగ్రి గ్రూప్, ఏలూరి ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరానికి విశేష స్పందన**

**వైద్య శిబిరానికి 1353 మంది హాజరు**

**నిరంతర సేవాతత్పరుడు ఎమ్మెల్యే ఏలూరి**

**జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి విజయ్‌కుమార్**



కారంచేడు, మేజర్‌న్యూస్: స్వర్ణ గ్రామంలో ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ గుంటూరు సహకారంతో నోవా అగ్రి గ్రూప్, ఏలూరి ఛారిట బుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం గ్రాండ్ సక్సెస్ అయింది. ఈ శిబిరానికి ఉదయం 8 గంటల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడంతో సాయంత్రం వరకు కొనసాగింది. ఎమ్మెల్యే

మిగతా 3లో

# బ్లూ మీడియా అసత్య ఆరోపణలు సరికాదు

### వరద బాధితులకు ఎన్డీయే ప్రభుత్వం మంచి ప్యాకేజీ - పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవలు - వరద బాధితులను పట్టించుకోని వైసిపి, ఓట్లు వేసిన వారిని కూడా ముంచారు
### ప్రకాశం బ్యారేజీని కూలగొట్టేందుకు వైసిపి విశ్వప్రయత్నాలు - మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతీ ఒక్కరూ పాటించాలి - మీడియాతో మంత్రి స్వామి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : విజయవాడ వరద బాధితులకు అన్నీ విధాలుగా ఎన్డీయే ప్రభుత్వం అండగా ఉందని, బ్లూ మీడియా అసత్య ఆరోపణలు, విష ప్రచారం చేయడం సరికాదని రాష్ట్ర మంత్రి డాక్టర్ డోల బాలవీరాంజనేయస్వామి హెచ్చరించారు. ఆదివారం ఒంగోలులో ఓ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన మీడియాతో మాట్లాడారు. పార్టీలకు



అతీతంగా వరదల్లో ఎన్డీయే ప్రభుత్వం కష్టపడి పని చేసిందన్నారు. బాధితులకు మంచి ప్యాకేజీ ఇచ్చి వారిలో మనోధైర్యం నింపింది. వరద ప్రాంతాల్లో మూడు రోజుల్లో మూడు గంటలు కూడా ఉండని పరిస్థితి వైసిపి నేతలు ఉండలేదన్నారు. ఒక్క వరద బాధితుడ్నీ కూడా వైసిపి ఆదుకున్న పరిస్థితి లేదన్నారు. కోటి ఇస్తామన్న విరాళం ఎక్కడ.. ఎవ్వరికిచ్చారని జగన్‌కు సూటిగా ప్రశ్నించారు. వరద బాధితుల్నీ ఆదుకోకపోయినప్పటికీ ప్రకాశం బ్యారేజీని పగల కొట్టాలని మాత్రం ప్రయత్నించారని ఎద్దేవా చేశారు. మన సంస్కృతిక, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత, అనుసరించాల్సిన నియమాలను ప్రతీ ఒక్కరూ పాటించాలని సూచించారు.

# నూకసాని బాలాజీని సన్మానించిన వాకర్స్ మిత్రులు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని భాగ్యనగర్ 2వ లైన్‌లో గల పబ్లిక్ పార్క్‌లో రోజూ తమతో కలసి వాకింగ్ చేస్తున్న డాక్టర్ నూకసాని బాలాజీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి



వరించడం మాకెంతో ఆనందంగా ఉందని వాకర్స్ మిత్రులందరూ తెలిపారు. ఉదయం పార్క్ నందు ఎప్పటిలాగానే వాకింగ్ చేసుకొని ఒక్కసారిగా అందరూ ఒక్కచోటికి చేరి డాక్టర్ నూకసాని బాలాజీ గారితో కేక్ కట్ చేయించి, శాలువా, పూలమొక్క, పూలబొకేలతో శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో ప్రధానంగా మెప్మా, ప్రాజెక్ట్ డైరెక్టర్ తేళ్ల రవికుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు రాచగొర్ల వెంకటరావు, సినీ కొరియోగ్రాఫర్ మద్దెల శ్రీను, రిటైర్డ్ ఎలక్ట్రికల్ ఏ.ఇ గుడిపాటి పెద్దబ్బాయి, రిటైర్డ్ ఎక్సైజ్ సీఐ బెల్లంకొండ శ్రీనివాసరావు, ఎం.ఇ.ఓ నాగేంద్ర వదన్, బి.టీ.ఎ సంఘ నాయకులు పర్రె వెంకటరావు, అల్లూరు హైస్కూల్ హెచ్.ఎం కొత్తగొర్ల చిన వెంకటసుబ్బారావు, ఏ.ఎస్.ఓ కోటేశ్వరావు, టీచర్ ఆంజనేయులు, రిటైర్డ్ మెడికల్ ఆఫీసర్ శంకర్ బాబ్జి, రిటైర్డ్ జిల్లా కోర్ట్ ఎంప్లాయి కొమ్ము రవివర్మ, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ గద్దల వెంకటేశ్వర్లు, బాలకోటయ్య,

మిగతా 3లో

# శ్రీరామ్ ఉచిత వైద్యసేవలు అభినందనీయం

### గద్దలగుంటలో మెగా వైద్యశిబిరానికి విశేష ప్రజాస్పందన
### శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : శ్రీరామ్ హాస్పిటల్ ఉచిత వైద్య సేవలు అభినందనీయమని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. ఆదివారం గద్దలగుంటలోని రామాలయం ప్రాంగణంలో గద్దలగుంట రిటైర్డ్ అండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ టీం, శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఒంగోలు వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ముందుగా ఎమ్మెల్యే దామచర్ల వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఒంగోలు శాసనసభ్యులు శ్రీ దామచర్ల జనార్దన్ విచ్చేసి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన గద్దలగుంట రిటైర్డ్ అండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ టీం సభ్యులను అభినందించారు. సమాజ సేవకు

మిగతా 3లో

## శ్రీ బగళాముఖిలో ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా పూర్ణాహుతి హెూమం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: పిట్టలవాని పాలెం మండలం చందోలు గ్రామం శ్రీ బగళాముఖి అమ్మ వారి దేవస్థానం నందు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బాపట్ల జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారా య ణ ముఖ్యఅతిథిగా పాల్గొని తిరుమలలోని శ్రీవారి లడ్డు విషయంలో జరిగిన అపరాధానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేపట్టిన 11 రోజుల ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావం తెలుపుతూ శ్రీ బగళాముఖి అమ్మవారి ఆలయంలో పూర్ణాహుతి హెూమం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేపీ సభ్యులు కొర్రా రామకృష్ణ, గం టా నాగ మల్లేశ్వరరావు, విష్ణుమూలకల చంద్రమోహన్, పడమటి ధర్మారావు, చిల్ల సత్యనారాయణ, పిట్టల వానిపాలెం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు హుస్సేన్ బేగ్( దాదా) జనసేన నాయకులు రత్న కుమార్, నామన శ్యామ్ విశ్వహిందూ పరిషత్ బాపట్ల పట్టణ కార్యదర్శి బండ్రెడ్డి రజిని, జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

## సినిమా నిర్మాణానికి నియోజకవర్గ అనుకూలమైన ప్రాంతం: దిలీప్ రాజా



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రేపల్లె నియోజకవర్గంలోని పెనుమూడి, నిజాంపట్నం ఓడరేవులు సినిమా నిర్మాణా నికి అనుకూలమైన ప్రదేశాలని ఏపీ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు దోనేపూడి దిలీప్ రాజా అన్నారు.ఆదివారం చెరుకుపల్లిలో దర్శకుడు అచ్చన శ్రీనివాస్ యాదవ్ తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెనుమూడి వద్ద సినిమానిర్మాణాలకు ఆర్టిస్టులు ఉండేందుకు రెండు భవన నిర్మాణాలు చేపట్టాలని రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ న్ కోరనన్నారు. సానుకూలంగా స్పందిం చి న మంత్రి అనగాని సత్య ప్రసాద్ ముఖ్య మంత్రి చంద్ర బాబు దృష్టికి ఈ అంశాన్ని తీసుకువెళ్లి నిర్మాణాలకు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తానని హామీ ఇచ్చినట్లు దిలీప్ రాజా తెలిపారు.

## స్వర్ణాంధ్ర విజన్ -2047 ప్లాన్‌కు సూచనలు సలహాలు అందజేయగలరు



రేపల్లె, మేజర్‌న్యూస్: స్వర్ణాంధ్ర విజన్ - 2047 ప్లాన్‌పై ప్రభుత్వానికి సూచనలు/అభిప్రాయాలను అందజేసి. ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం వహించాలని రేపల్లె పురపాలక సంఘ కమిషనర్ కే సాంబశివరావు ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ నుండి. http://swarnandhra.ap.gov.in/ Suggestio ns. లింక్‌తో వచ్చే క్యూఆర్ కోడ్ ద్వారా పాల్గొని. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఫోటోతో పాటు సంతకంతో కూడిన సర్టిఫికెట్ ను స్వీకరించండని తెలిపారు. క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేసే విధానం ముందుగా పేరు నమోదు చేయండి, మొబైల్ నంబర్‌ను నమోదు చేయండి (ఓటిపి మొబైల్‌కి పంపబడుతుంది)ఓటిపి నిన మోదు చేయండి అండ్ ధృవీకరించండి,జిల్లాను నమోదు చేయండి,వయస్సును నమోదు చేయండి, లింగాన్ని నమోదు చేయండి, వృత్తిని నమోదు చేయండి,ఇ-మెయిల్ చిరునామాను నమోదు చేయగలిగి ప్రజల అమూల్యమైన సలహాలు అందించాలన్నారు.

## దేవస్థానం ఈవోగా బైరాగి బాధ్యతలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న పోలేరమ్మ దేవస్థానం ఆలయంకు నూతన ఈవోగా వై.బైరాగి చౌదరి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఆర్.శివశంకరరావు ఒంగోలు బదిలీపై వెళ్లినట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బైరాగి చౌదరి ఆయన మాట్లాడుతూ పోలేరమ్మ దేవస్థానం ఆలయంకు అభివృద్ధికి కమిటీ మెంబర్‌తో కలిసి గ్రామస్తులతో మమేకమై విధులు చేపడతామన్నారు.

# రాత్రి వేళలో పోలీసుల గస్తీ పెంచాలి: ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: అసంబద్ధ కారణాలతో రాత్రుళ్ళు వీధులలో సంచరిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రజలను హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాలతో రాత్రిపూట పెట్రోలింగ్, గస్తీ విధులను జిల్లా పోలీసులు ముమ్మరంగా నిర్వహించినారు. అనుమానితులను విచారిస్తూ వారి వివరాలను రికార్డ్ చేసుకుంటున్నారు. పాత నేరస్తుల కదలికలను గమనిస్తూ వారిని తనిఖీ చేస్తున్నామన్నారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నేరాలను సమర్ధవంతంగా కట్టడి చేసేందుకు పోలీస్ పెట్రోలింగ్, గస్తీలను ముమ్మరంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా రాత్రి వేళల లో అసంబద్ధమైన కారణాలతో ఎవరైనా వీధులలో సంచరిస్తూ ఉంటే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గతంలో నేరాలకు పాల్పడిన పాత నేరస్తుల కదలికలను నిశితంగా గమనిస్తూ అనుమానితులను తనిఖీ చేసి విచారించడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రశాంత వాతావరణం కల్పిస్తూ నేరాలను కట్టడి చేసేందుకు రాత్రి సమయాల్లో నిర్వహిస్తున్న పోలీస్ గస్తీకి జిల్లా ప్రజలు కూడా సహకరించాలన్నారు. రాత్రులు సంచరిస్తున్న అనుమాని తులను విచారించే సమయంలో పోలీసులు అడిగిన వివరాలను తెలపాలని, గుర్తింపు పత్రాలు పోలీసు అధికారులకు చూపి సహకరించాలని సూచించారు.ఏటీఎంలో, బస్టాండ్లు, రైల్వే స్టేషన్ ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో తరచూ సందర్శిస్తూ ఉండాలని, ఆ సమయంలో ఎవరైనా అనుమానితులు తారసపడితే వారిని విచారించాలని ఎస్పీ పోలీసులకు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు పెంచాలి



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: సమాజంలోని ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా మొక్కలను పెంచాలి అని టిడిపి సీనియర్ నాయకులు మొఖమాటం రాధాకృష్ణమూర్తి అన్నారు. ఆహార భద్రత తనిఖీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న మొఖమాటం శ్రీనివాసరావు సాకారంతో ఆదివారం గ్రామంలోని హిందూ స్మశాన వాటిక, మంచినీటి చెరువు, చెన్నకేశవ స్వామి నగర్ ప్రాంతాల్లో 250 మొక్కలను నటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి బాగుంటేనే ప్రజలు బాగుంటారని, పశు పక్షుల సైతం జీవనాన్ని కొనసాగిస్తాయని ఇటువంటి కార్యక్రమాలు గ్రామాల్లో చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ మునుముందు మరిన్ని సామాజిక కార్యక్రమాలను తమ వేద ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, నాయకులు దీవి రాంబాబు, నాగులు పున్నారావు, విస్సాం శెట్టి శ్రీనివాసరావు, కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, సాంట కోటయ్య ,కొఠారి వరప్రసాద్, సుబ్బయ్య, ఓరుగంటి శివ నాగేశ్వరావు, వాకా శివరామకృష్ణ, కందుల నాగేశ్వరరావు, పలువురు పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీవాసులకు నిత్యవసర సరుకులు పంపిణీ



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: కష్టాల్లో ఉన్న బాధిత కుటుంబాలను ఆదుకోవడంలో శాసనసభ్యులు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్య ప్రసాద్ ఎల్లప్పుడూ ముందుంటారని టిడిపి సీనియర్ నాయకులు ఎం ఆర్ కే మూర్తి అన్నారు. చెరుకుపల్లి గ్రామ శివారు నేరెళ్ల కాశీ రైస్ మిల్లు వద్ద వర్షపు నీటి ముంపునకు గురైన ఎస్టీ వాసుల గృహాలను ఆయన ఆదివారం టిడిపి నాయకులతో కలిసి పరిశీలించారు. మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాలు మేర కు బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి పది కిలోలు బియ్య ం, కిలో వంట నూనె, కందిపప్పు అందజేశారు. తమకు రేషన్ కార్డు లేవని, పింఛన్ మంజూరు చేయాలని, ఇళ్ల స్థలాల సైతం ఇప్పించాలని బాధిత కుటుంబాలు ఎం ఆర్ కే దృష్టికి తీసుకురాగా మంత్రివర్యులు అనగాని సత్య ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన న్యాయం జరిగేలా చూస్తానన్నారు. కార్యక్రమంలో టౌన్ టిడిపి అధ్యక్షులు నాగుల పున్నారావు, టిడిపి నాయకులు సొంటి సుబ్బయ్య, కొటారి వరప్రసాద్, పూల హరిప్రసాద్, విన్నకోటి రామారావు, ఒక శివరామకృష్ణ, మొగిలిపువ్వు లక్ష్మణ్, ఉప్పలపాటి వెంక టసుబ్బయ్య, పవన్ కళ్యాణ్, లక్ష్మణ, పలువురు పాల్గొన్నారు.

# సుప్రసిద్ధ గాయనీమణి లతా మంగేష్కర్ 95వ జయంతి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: లతా మంగేష్కర్ సంగీత సామ్రాజ్ఞి అని సప్తస్వర సంగీత కళాశాల ప్రిన్సిపల్ కోటి రాజ్ కొనియాడారు. సెప్టెంబర్ 28 వ తేదీ సాయంత్రం సప్తస్వర సంగీత కళాశాల ప్రాంగణంలో జరిగిన లతా మంగేష్కర్ 95 వ జయంతి సభకు కళాశాల ప్రిన్సిపాల్ కోటి రాజ్ అధ్యక్షత వహించారు. లత ఏకసంధాగ్రాహి అని ఒక్కసారి ట్యూన్ వినిపిస్తే చాలు వెంటనే ఆలాపించే అద్భుత జ్ఞాపకశక్తి వారికి ఉందని తెలియజేశారు. సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ మాట్లాడుతూ లత 30 భాషలలో దాదాపు 50 వేల పాటలు గానం చేశారని అన్నారు. తెలుగులో కూడా సంతానం ,దొరికితే దొంగలు ,ఆఖరి పోరాటం చిత్రాలలో పాటలు పాడారని తెలియజేశారు. అల్లూరమ్మ, సంగీత కళాశాల ఉపాధ్యాయినులు పాల్గొని లతా మంగేష్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# కావూరువారి పాలెంలో ప్లాస్టిక్ నిర్మూలనా ర్యాలీ




బాపట్ల, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో స్వభావ స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాడు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ దత్తత గ్రామమైన కావూరువారి పాలెంలో 13వ రోజు సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో ప్రజలకు అర్థమయ్యే రీతిలో పోషకాహార విలువలను, ఆహార భద్రతను, ప్లాస్టిక్ నిర్మూలన పరిశుభ్రత యొక్క ముఖ్యత్వాన్ని తెలిపేలా ర్యాలీ నిర్వహించారు. ఒక్క అడుగు స్వచ్ఛత వైపు, క్లీన్ ఇండియా గ్రీన్ ఇండియా, ప్లాస్టిక్కు నిషేధిద్దాం అనే నినాదాలు చేస్తూ ఈ ర్యాలీని నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు సమాజ సేవ పట్ల ఉన్న ఉత్సాహానికి ఆ కళా శాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ అభినందించారు. ఎన్ఎస్ఎస్ అధికారులు డా. బ్లెస్సి సాగర్, డా. ఈ గౌతమి అసిస్టెంట్ ప్రొఫెసర్, వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ ఫణీంద్ర కుమార్, కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ముగిసిన టైప్ రైటింగ్ పరీక్షలు



రేపల్లె, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్, మంగళగిరి వారి ఆధ్వర్యంలో, రేపల్లెలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2వ రోజు టైప్ పరీక్షలు, ప్రశాంతంగా ముగిశాయని పరీక్షలు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ టైపు పరిక్షల సూపరిండెంట్ ఎస్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ టైప్ రైటింగ్ ఇంగ్లీష్ జూనియర్ గ్రేడ్ కు టైప్ రైటింగ్ 10మంది, ఇంగ్లీషులోయర్ గ్రేడ్ కు 16 మంది, తెలుగు హయ్యర్ గ్రేడ్ కి ముగ్గురు, ఇంగ్లీష్ హయ్యర్‌కు 12మంది, మొత్తము 41 మందికి గాను, లోయర్ గ్రేడ్ ఇంగ్లీష్ కి ఒక్కరు, ఇంగ్లీష్ హయ్యర్ గ్రేడ్ కి ముగ్గురు హాజరుకానందున, 38 మంది ఆదివారం నాడు పరీక్షలకు హాజరైనట్లు పాలిటెక్నిక్ కళాశాలకు ప్రిన్సిపాల్ టైపు పరీక్షల సూపరిండెంట్ చంద్రశేఖర్ తెలిపారు. మొదటి రోజున 37 మందికి గాను 31 మంది, 2వ రోజున 41 మందికిగాను 38 మంది, మొత్తము 78 మందికి గాను 69 మంది పరీక్షలకు హాజరైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

## బాబాయి అంత్యక్రియల్లో అన్నం సతీష్, శ్రీనివాసరావు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పిన తండ్రి అన్నం రాజేశ్వరరావు పాడె మోసిన మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ పిడి అన్నం శ్రీనివాసరావు. అనారోగ్య కారణంతో అన్నం రంగమ్మ మెమోరియల్ ఎయిడెడ్ పాఠశాల కరస్పాండెంట్ భీమావారిపాలెం వాసి అన్నం రాజేశ్వరరావు అనారోగ్యంతో కన్ను మూశారు. రాజేశ్వరరావు పార్థివ దేహానికి పట్టణ ప్రముఖులు, ఎంఈఓ నిరంజన్, స్కూలు అధ్యాపకులు, భీమావారిపాలెం పెద్దలు, యువత, బంధుమిత్రులు, ప్రజలు పలు పార్టీల నాయకులు ఘనంగా నివా ళులర్పించారు.

## అమ్మ ఆశ్రమంలో అన్నదానం



మార్టూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని అమ్మ ఆశ్రమంలో హైదరాబాద్ వాస్తవ్యులు మన్నె సాయి వెంకట సంజయ్ పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు శ్రీనివాస్ వాణి వారి స్నేహితుడు రావి యల్లమందయ్య మాస్టర్‌చే వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. తిమ్మన పాలెం వాస్తవ్యులు మార్టూరు నివాసులు గురిజాల సీతారామయ్య మహాలక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీనివాస రావు లలిత వృద్ధులకు అన్నదానం జరిపించారు. ఆశ్రమం అధ్యక్షులు గుం టుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.





# స్వర్ణలో మెగా వైద్య శిబిరం సక్సెస్

**మొదటి పేజీ తరువాయి**

ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు స్వర్ణలో నిర్వహించిన వైద్య శిబిరానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఉచిత వైద్య శిబిరం కిక్కిరిసింది. ప్రత్యేక కౌంటర్ల ద్వారా వైద్య సేవలు అందించేలా చర్యలు చేపట్టారు. పురుషులకు మహిళలకు వేరువేరుగా ఓపీలు, బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించారు. ప్రజా సేవే లక్ష్యంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దశాబ్ద కాలంగా నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని జనసేన నియోజకవర్గ ఇన్చార్జి పెద్దపూడి విజయ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ వేలాది మందికి ఉచిత కంటి ఆపరేషన్ చేయించి కంటి వెలుగు ప్రధాతగా నిలిచారన్నారు. ప్రజలకు సేవ చేయడం బాధ్యతగా తీసుకొని సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. ఇంతమందికి సేవ చేసే భాగ్యం ఎమ్మెల్యే ఏలూరికే దక్కిందన్నారు. ఇలాంటి నాయకుడు నియోజకవర్గంలో ఉండడం



ప్రజలందరి అదృష్టం అన్నారు. లక్షల మందికి సేవ చేయడం ఆయనకు దేవుడు ఇచ్చిన వరం అన్నారు. ప్రజలకు నిరంతరం సేవ చేయాలని ఆలోచించే వ్యక్తి ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. తొలుత స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి, ఏలూరి నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ శిబిరంలో ప్రముఖ ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు బర్డ్ హాస్పిటల్ మాజీ సంచాలకులు డాక్టర్ భరత్‌చంద్ర, స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ నెలకుదిటి అనిత, సీనియర్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ ఎల్.రామారావు, మెదడు, నరముల శస్త్రచికిత్స వైద్యనిపుణులు డాక్టర్.అరుణ్, ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ బాలభాస్కర్, లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్. బడిపాటి రాజు, జనరల్ మెడిసిన్ వైద్య నిపుణురాలు డాక్టర్ శుభ కట్టా, డాక్టర్ భరత్‌లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుమలశెట్టి శ్రీహరి, ఖాసిం, ఇంకొల్లు చిన్న గంజాం మండల పార్టీ అధ్యక్షులు నాయుడు హనుమంతరావు, పాదవీరయ్య, చిన్న నారాయణ, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకరశెట్టి చిరంజీవి, మండల అధ్యక్షుడు సాగిరి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు బలరాం, వెంకటస్వామి, సురేంద్రబాబు, సుబ్బారావు, ఆదినారాయణ, రాజు, శ్రీనివాసరావు, రామ్మోహన్, శేషయ్య,బంగారు బాబు, సుబ్బరాయుడు, నాగరాజు, ప్రహ్లాదు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ ఉచిత వైద్యసేవలు అభినందనీయం





**మొదటి పేజీ తరువాయి**

శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎల్లప్పుడు ముందుంటుందని, ఈ వైద్య శిబిరానికి విచ్చేసిన డాక్టర్లకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ ఎముకలు, కీళ్ళ వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో శ్రీరామ్ హాస్పిటల్‌లోని పది విభాగాల మల్టీ స్పెషాలిటీ వైద్య నిపుణులు తమ వైద్య సేవలను అందించారన్నారు. 350 మంది వైద్య శిబిరం ద్వారా వైద్య సేవలు పొందారని తెలియజేశారు. అలాగే ప్రతి నెల మొదటి గురువారం గుంటూరు రోడ్ లోని శ్రీరామ్ హాస్పిటల్ లో ఉచిత వైద్య సేవలు, పరీక్షలు అందిస్తున్నట్లు తెలియజేశారు.

ఈ వైద్య శిబిరంలో ఉచితంగా బిపి, షుగర్, ఎముకల సాంద్రత పరీక్ష, హిమోగ్లోబిన్, థైరాయిడ్, ఈసీజీ గుండె పరీక్షలు ఉచితంగా చేసి మందులు ఉచితంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ప్రసూతి, స్త్రీ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ చాపల శాంత కుమారి, సాధారణ వ్యాధుల వైద్య నిపుణులు, ఫ్యామిలీ ఫిజిషియన్ డాక్టర్ సానల ధీరజ్ బాబు, జనరల్, ల్యాపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ జరుషా జాస్మిన్, చెవి, ముక్కు, గొంతు శస్త్ర చికిత్సల వైద్య నిపుణులు డాక్టర్ నడికట్టు మౌనిక రెడ్డి, ఊపిరితిత్తులు, శ్వాసకోశ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ కుమార్ వర్మ, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పసుపులేటి సుధీర్, దంత వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ సరయు, ఫిజియోథెరపీ డాక్టర్ ఏడుకొండలు, డాక్టర్ పల్లవ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి పోటీలకు వీరభద్రాపురం విద్యార్థులు ఎంపిక

పామూరు, మేజర్‌న్యూస్: స్కూల్ గేమ్స్ జిల్లాస్థాయి ఆటల పోటీలకు పామూరు మండలంలోని వీరభద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.కోటిరెడ్డి తెలిపారు. కంచర్లవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలలో వీరభద్రాపురం పాఠశాల విద్యార్థులు సత్తా చాటి జిల్లాస్థాయి పోటీలకు పదిమంది విద్యార్థినీ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వై. శివనాగరాజు తెలిపారు. జిల్లాస్థాయలో జరగబోయే ఆటల పోటీలకు తెలుగుదేశం పార్టీ పామూరు మండల మాజీ అధ్యక్షులు స్వర్గీయ పువ్వాడి రాధాకృష్ణ కుమారుడు టిడిపి యువ నాయకులు పువ్వాడి రామకృష్ణ విద్యార్థులకు

**ఎంపికైన విద్యార్థులకు స్పోర్ట్స్‌డ్రస్ పంపిణీ చేసిన పువ్వాడి రామకృష్ణ**

స్పోర్ట్స్ డ్రస్ లను ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా పువ్వాడి రామకృష్ణను పాఠశాల సిబ్బంది, విద్యార్థులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. జిల్లా స్థాయి ఆటల పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు అనంత భాగ్యలక్ష్మి, ఏవి సుబ్బరాజు, షేక్ బాషా, పి.కోటేశ్వరరావు, మధుసూదన్ రావు, జి.ప్రసాద్, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# నూకసాని బాలాజీని సన్మానించిన వాకర్స్ మిత్రులు

**మొదటి పేజీ తరువాయి** ప్రముఖ కవి కత్తి కళ్యాణ్, మేకల అంజిరెడ్డి, కరాటే మాస్టర్ రవి, తన్నీరు గిరి, యోగటీచర్ టీ.ప్రసన్న, వాకర్స్ అంజలి, హోటల్ సరోవర ఓనర్ కోటిరెడ్డి, బ్రహ్మారెడ్డి, శ్రీకన్య లాడ్జి ఓనర్, బండారు మహేష్, షేక్. ఖాసీం, షేక్ శ్రీను, షేక్ సిద్దయ్య, టాక్స్ కన్సల్టెంట్ పుట్టంశెట్టి.బాల, పవన్, రాజు, కాశయ్య, పీడీసీసీ బ్యాంక్ మేనేజర్ పార్థసారధి, కెనరా బ్యాంక్ శ్రీనివాసులు, ఎస్ బి ఐ మేనేజర్ పులివెందుల. సుబ్రహ్మణ్యం, సాఫ్ట్వేర్ వెంకట్, శ్రీనివాస్, దామ.మధు, వి.విష్ణు, గురువీర్, రత్నం, మాల్యాద్రి, ప్రసాద్, టుబాకో బోర్డు రిటైర్డ్ ఎంప్లాయి శ్రీనివాసనాయుడు, కామేశ్వరరావు, రిటైర్డ్ ఎం.ఇ.ఓ మన్నం. లక్ష్మీ నారాయణ, అడ్వకేట్ నాయుడు, రోహిత్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ప్రతాప్, రామాచారి, అంజిరెడ్డి,ఐ ఆర్కే రెడ్డి పలువురు ఘనంగా సత్కరించారు.

# ప్రకాశం జిల్లా మాల ఉద్యోగుల శాశ్వత కమిటీ ఎన్నిక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆదివారం ఒంగోలులోని ఎన్జీవో భవన్లో మాల ఉద్యోగుల సంఘ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. కార్యక్రమానికి రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘ అధ్యక్షులు తులిబిల్ల అశోక్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంచర్ల విజయ శేఖర్ పర్యవేక్షకులుగా వ్యవహరించారు. అనంతరం ఏకగ్రీవంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులుగా గడ్డం హనుమంతరావుని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా బల్లికురవ గోపీనాథ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దమ్ము థామస్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా యరమాల జనార్దన్, జాయింట్ సెక్రటరీగా పాలడుగు వివేకానంద, ఉపాధ్యక్షులుగా కాటుకూరి బాబురావు లాయర్, ట్రెజరర్‌గా యరమాల మల్లికార్జునరావు సాఫ్ట్వేర్ ఇంజనీర్, జయింట్ ట్రెజరర్‌గా క్రాంతి కుమార్, ఈసీ నెంబర్లుగా కస్కుర్తి జాలయ్య టి.శ్రీకాంత్, పిల్లి వెంకటనారాయణ, మీడియా కోఆర్డినేటర్‌గా శాంతారావు, కసుకుర్తి మల్లికార్జున్లను ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ మొదటి తీర్మానంగా రాష్ట్ర కమిటీకి జిల్లా తరుపున కోఆర్డినేటర్‌గా తుల్లిబిల్లి అశోక బాబుని ఏకగ్రీవంగా తీర్మానించింది.

# గిరిజనుల అభివృద్ధికి పెద్దపీట

**మొదటి పేజీ తరువాయి** వసంతాల వేడుకలు ఒంగోలులో నిర్వహించటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఒంగోలు నియోజకవర్గంలో యానాదులు ఎక్కువగా నివశిస్తున్నారన్నారు. గతంలో కులాలు ఉండేవి కావని, అందరూ కలిసి ఉండేవారని, ఇప్పుడు కులాలకతీతంగా అందరూ కలిసి ఉండాలన్నారు. వేటచేసి జీవనం సాగించే యానాదులకు గుర్తింపు కార్డులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. అర్హులైన వారందరికి పింఛన్లు, ఇంటి స్థలాలు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలకు నిధులు కేటాయించటం జరిగిందన్నారు. పోతురాజు కాలువ వెంట ఉండే గృహాల వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా త్వరలో వారికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి లక్ష్మానాయక్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి జగన్నాధరావు, గిరిజన సంఘాల, ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర శాప్ నెట్ చైర్మెన్‌కు టిడిపి దివ్యాంగుల సంఘ నాయకులు శుభాకాంక్షలు

దర్శి మేజర్‌న్యూస్: రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్‌గా నియమితులైన అనిమిని రవి నాయుడుని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా తిరుపతికి చెందిన రవి నాయుడును,ప్రకాశం జిల్లా దర్శి పట్టణానికి చెందిన రాష్ట్ర టిడిపి దివ్యాంగుల సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సందు వెంకట్రావు, దర్శి నియోజకవర్గ వికలాంగుల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల సంఘం నాయకులు మాట్లాడుతూ సందు వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్ర ఐటి శాఖా మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను రవి నాయుడు ముందుండి నడిపించడంలో కీలక పాత్ర పోషించడం జరిగిందని, ఆయన పార్టీకి చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడుతూ ఇలాంటి అత్యుత్తమ పార్టీ పదవులను అధిరోహించాలని కోరారు.

# వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

రేపల్లే, మేజర్‌న్యూస్: పోరాటాల్లోతో పాటు పకృతి వైపరీత్యాల సమయంలో బాధితులను ఆదుకోవడంలో కూడా సిఐటియు ముందుంటుందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కే ధనలక్ష్మి అన్నారు.ఆదివారం వరద ముంపు పరిధిలో ఉన్న పెనుమూడి గ్రామంలోని వరద బాధితులకు సిఐటియూ ఆధ్వర్యంలో స్థానిక సిఐటియూ కార్యాలయంలో నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లా డుతూ వరద బాదితులకు జరిగిన అపారనష్టాన్ని పూడ్చుటా నికి ప్రభుత్వం అని విధాలుగా బాధితులను ఆదుకోవాలని కోరారు . కృష్ణానది తీర ప్రాంతంలో రేపల్లె మండలం పెను మూడి వద్ద నుండి కొల్లూరు,భట్టిపోలు లంక గ్రామాల్లో వివిధ పథకాల్లో పనిచేస్తున్న కార్మికులు ఇతర అనేకమంది అసంఘటిత రంగంలో భవననిర్మాణం, ముఠా కార్మికులు వరద వల్ల సర్వం కోల్పోయారు బాధ్యత కలిగిన సిఐటియు కార్మికులకు అన్ని సందర్భా ల్లో అండగా ఉంటుందని తెలి పారు.వరద వల్ల కార్మికు లు,రైతాంగం, వ్యవసాయ కూలీలకి వచ్చినా సమస్యలు పరిష్కారం కోసం వివిధ దశల్లో వినతి పత్రాలు,పోరాటా లు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్ర మంలో సిఐటి యు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్.మ ణిలాల్ అధ్య క్షత వహించగా సిఐటియు రాష్ట్రకార్యదర్శి కే. ధనలక్ష్మి, సిఐటియు




భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్ వి.నరసింహారావు, మధ్యా హ్నాభోజన పథకం కార్మిక సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి దయ్యా. రమా దేవి,108 మెడికల్ అండ్ హెల్త్ ఉద్యోగుల సం ఘం బాపట్ల జిల్లా నాయకులు గీత, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్,అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురా లు కే.ఝాన్సీ,ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వరమ్మ,భవన నిర్మాణం కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జే.ధర్మరాజు వివిధ ప్రజాస ంఘాల నాయకులు ఎన్.కృష్ణకుమారి,కె. ఆశీర్వా దం,కే. గోపి,వి. మావో,ఎన్. రామారావు,కె.రమేష్, కే.ఆశీర్వాదం పాల్గొన్నారు.

# 1న చెకుముకి సంబరాలను జయప్రదం చేయండి

అర్ధవీడు, మేజర్‌న్యూస్: అర్ధవీడు మండలం, జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ సహకారంతో నిర్వహింపబడుతున్న చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా 25వ తేదీన జరిగిన పాఠశాల చెకుముకి టాలెంట్ టెస్ట్ ఘనంగా నిర్వహించుటకు సహకరించిన ప్రతి ఒక్కరికి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మామిళ్ళ తిరుపతి రెడ్డి, అటుకర మల్లికార్జున రావులు అభినందనలు ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని పాఠశాల స్థాయి లోని విజేతలకు అక్టోబ ర్ ఒకటవ తేదీ మంగళవారం రోజున మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను అర్ధవీడులోని డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులం నందు నిర్వహించబడుతుంద న్నారు. విద్యార్థులు ఆ రోజు ఉదయం 9:30 గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. 9:45కు ప్రశ్నపత్రాల ఆవిష్కరణ, ఆ తర్వాత 10గంటలకు పరీక్ష ప్రారంభం అవుతుందని



అన్నారు. మండల స్థాయి చెకుముకి పరీ క్షకు అన్ని పాఠశాలల విజేతలైన విద్యార్థులు హాజర య్యేలా ప్రోత్సహించాలని ప్రధానోపాధ్యా యులను, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను కోరారు. కార్యక్ర మంలో జెవివి నాయకులు ఎం.కేసిరెడ్డి, డి.నర్సయ్య, పి.రాజగోపాల్ రెడ్డి, సుబ్బారెడ్డి, ఎస్.బాబురావు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న కేసులను వెంటనే పరిష్కరించాలి: సీఐ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్లో ఉన్న కేసులను వెంటనే పరిష్కరించాలని సింగరాయకొండ సిఐ చావ హజరత్ అయ్యా పేర్కొన్నారు. ఆదివారం జరుగుమల్లి పోలీస్ స్టేషన్‌లో నెలవారీ నివే దికను ద్వారా వివిధ రకాల కేసులకు సంబంధించి రికా ర్డులను రిజిస్టర్‌లను సిబ్బంది రిజిస్టర్‌లను పరిశీలిం చారు. ప్రజలకు నమ్మకం కలిగించే విధముగా వచ్చే ఫిర్యాదులుకి లౌక్యంగా తో మాట్లాడి ఇచ్చిన ఫిర్యాదుకు ఆలోచించి ప్రజలు తమకు జరిగిన అన్యాయం గురించి వచ్చిన ఫిర్యాదులకు బెదిరించకుండా కేసును పరిశీలిం చాలన్నారు. ప్రస్తుతం ఇసుక పాలేరు నుంచి అక్రమంగా తరలించకుండా వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయా లన్నారు. రాత్రిపూట బీట్ జాగ్రత్తగా విధులు చేపట్టాల న్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చి వాళ్లకి వాళ్లు సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. పోలీస్ స్టేషన్ అంటే ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా విధులు చేపట్టే వాళ్ళని సింగరాయకొ ండ సిఐ జావా



హజరతయ్యా పేర్కొన్నారు. రాత్రిపూట హైవే సమీపంలో దాబాలు రెస్టారెంట్లను 10 గంటలకు మూసి వేయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు హైవే సమీపంలో జరిగే యాక్సిడెంట్‌లను పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. మహిళా పోలీసులకు ప్రతివారం పోలీస్ స్టేషన్లో సమావేశం ఏర్పాటు చేయాల ని వాళ్లకి అవగాహన కల్పించాలన్నారు. సీఐ వెంట జరు గుమల్లి ఎస్ఐ యూ.పున్నారావు, పోలీస్ సిబ్బంది పాల్గొ న్నారు.

# ఎస్ఐ కలిసిన సర్పంచ్ ముత్యాల, వైసీపీ నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పట్టణ పోలీసుస్టేషన్ యస్ఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆర్.సుమన్‌ను ఆదివారం మండలంలోని అయ్యలూరివారిపల్లె సర్పం చ్ ముత్యాల భారతినారాయణరెడ్డి, వైస్ ఎంపిపి భూమి రెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి ఆధ్వర్యంలో అయ్యలూ రివారిపల్లె పంచాయతీకి చెందిన పలువురు వైసిపి నాయకులు కలిసి శాలువాలతో సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా మండలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా శాంతి యుతంగా ఉండాలని శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతిఒక్కరు సహకరి ంచాలని అదేవిధంగా గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిర్మూలించడానికి కృషిచే స్తానని ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక కృషిచేస్తానని తెలిపారు.



యస్ఐను కలిసినవారిలో ముత్యాల నారాయణరెడ్డి, భూమిరెడ్డి వెంకటరెడ్డి, గూడపురెడ్డి రమణా రెడ్డి, యస్. శివారెడ్డి, ముత్యాల రమణారెడ్డి, డబుల్ రెడ్డి, కె.తిరుపతిరెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మా కష్టం తీర్చే వారేరి ..?


- ఉద్యానవన అధికారి ఉండేదెక్కడ
- తెగుళ్ళతో ఇబ్బందులు పడుతున్న బత్తాయి రైతులు
- బత్తాయి తోటలపై కన్నెత్తి చూడని ఉద్యానవన అధికారి
- పేరుకే ఉద్యానవన అధికారి
- ఆ అధికారి మాకొద్దు అంటూ రైతులు విమర్శలు



పామూరు, మేజర్‌న్యూస్: బోర్ల కింద సాగు చేసిన బత్తాయి రైతులు తెగుళ్ల బారితో నానా అగచాట్లు పడుతున్నారు. పంటలకు తెగుళ్లు సోకినప్పుడు ఏ మందు పిచికారి చేయాలో అర్థం కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉద్యానవన పంటలకు తెగుళ్లు ఆశించినప్పుడు సలహాలు, సూచనలు ఇవ్వ వలసిన ఉద్యానవన శాఖ అధికారి కన్నెతి చూసిన దాఖలాలు లేవు. దాంతో మా కష్టం తీర్చేది ఎవరు అంటూ రైతులు వాపోతున్నారు. మండలంలోని పలు గ్రామాలలో బోర్ల కింద రైతన్నలు బత్తాయి పంటలు సాగు చేశారు. పంటలకు సరైన సమయంలో సలహాలు సూచనలు ఇవ్వవలసిన ఉద్యానవన శాఖ అధికారి గ్రామాల వైపు కన్నెత్తి చూడకపోవడంతో బోర్ల కింద సాగు చసిన బత్తాయి రైతులు ఇక్కట్లకు గురి అవుతున్నారు. ఉద్యానవన శాఖ అధికారి ఎక్కడ ఉంటారో మండల ప్రజలకే అర్థం నాన అగచాట్లు పడుతున్నారు. పేరుకే మండలానికి ఉద్యాన శాఖ అధికారి ఉన్న గ్రామాల్లోని సాగు చేసిన బత్తాయి తోటల వైపు కన్నెత్తి చూసిన దాఖలలు లేకపోవడంతో ఆ అధికారి మాకొద్దు అంటూ రైతులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ఉద్యానవన శాఖ అధికారి బోర్ల కింద బత్తాయి పంటలు సాగుచేసిన రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలని మండలంలోని పలు గ్రామాలు చెందిన బత్తాయి రైతులు కోరుతున్నారు.

# 300 మందికి నిత్యవసరాలు పంపిణీ

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం లోని పెద లంక గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవల కృష్ణానది వరద ముంపు కు గురైన ప్రజలు 300 మందికి ఆదివారం నిత్యవ సర సరుకులు పంపిణీ చేశారు. పెదలంక గ్రామానికి చెంది వివిధ రంగాలలో ఉద్యోగం చేస్తున్న ఉద్యాగస్థుల సహకా రంతో, ఒక్కొక్కరికివెయ్యి రూపాయలు విలువ చేసే నిత్యవ సర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామ్మోహ నరావు మాట్లాడుతూ మా మిత్రులు సహకారంతో ఆపదలో ఉన్నవారికి ఎప్పుడు సహకారం అందిస్తామని మా వంతు మా గ్రామానికి సేవ చేయాలి, అదేవిధంగా మా పక్కన ఉన్న గ్రామాల్లో కూడా గతంలో అనేక సేవలు చేశామని కరోనా




సమయంలో సేవలు చేశామని మోహ నరావు అన్నారు. ఈ కార్యక్రమంలో నాగేంద్రం, గురవ య్య, రామకుమార్, ప్రసాద్‌రావు, జి కిరణ్,ఎం మనోజ్,సూపర్ భవ్య కొల్లూరు రవి,సిరి సందీప్,కొంపటి నాగేశ్వరరావు, మునిపల్లి కిరణ్, కార్మూరు లేనా తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డిచింతల్లో 'ఇది మంచి ప్రభుత్వం'

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొడ్డి చింతల గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరపతి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు ఎన్నో ఆటుపోటులతో పయనం సాగిందని విజయవాడ వరద బాధితులను కాపాడేందుకు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 8 రోజులు కలెక్టర్ ఆఫీసులో వరద బాధితులకు ఆకలి దాహం తీర్చారు. అలాగే రాష్ట్రంలో ఓపక్క అభివృద్ధి ఒకపక్క సంక్షేమం నిర్వహిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చెందిన రాష్ట్రాలతో పోటీ పడుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కోటపాటి శ్రీనివాసరెడ్డి, దొడ్డి చింతల సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, సానికొమ్ము నారా



యణరెడ్డి, గాద వెంకట్రామిరెడ్డి, బూత్ ఇంచార్జ్ కొర్రుబాబు, ఉప సర్పంచ్ బొజ్జ అప్రాయం, గోన సౌలు, ఆదాము, కోటేష్, నరసింహులు, మొనపటి నారాయణ, మండల తెలుగుదేశం నాయకులు గాయం రామిరెడ్డి, సుమిత్ర, తిరుపతిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, దొడ్డి చింతల టీడీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# సురా అంకిరెడ్డికి సీపీఎం నేతలు ఘన నివాళి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ సురా అంకిరెడ్డి 4వ వర్ధంతి సందర్భంగా ఆ పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. ఈ నివాళి అర్పించిన సిపిఎం పార్టీ సభ్యులు డి.ఆవులయ్య, డి.థామస్, అల్లూరి స్వామి, డి.మూర్తి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు టీ.ఆవులయ్య మాట్లాడుతూ సిపిఎం పార్టీ విస్తరణకు కామ్రేడ్ సురా అంకిరెడ్డి ఎనలేని కృషి చేశారని అన్నారు. నియోజకవర్గ అసైన్మెంట్ కమిటీ సభ్యుడిగా ఉంటూ గిద్దలూరు నియోజకవర్గంలోని దళితులకు, వ్యవసాయ కార్మికులకు అసైన్మెంట్ భూమి కమిటీలో చర్చించి వారికి పట్టాలు ఇప్పించడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఎంఈఓగా పనిచేస్తూ రిటైడ్



అయ్యి 2000 సంవత్సరం నుండి గిద్దలూరు ప్రాంతంలో సిపిఎం పార్టీని విస్తరింప చేయడంలో కామ్రేడ్ సూరా అంకిరెడ్డి సేవలు మరవలేవని అన్నారు. అంకిరెడ్డికి నివాళి అర్పించడం అంటే గిద్దలూరు ప్రాంతంలో సిపిఎం పార్టీని విస్తరింప చేయడమే అన్నారు.

## చీరాలలో రంగురంగుల ఇంద్రధనస్సు



చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని రంగురంగుల ఇంద్రధనుస్సు కనువిందు చేసింది. తెల్లవారుజామున సూర్యోదయంతో పాటు చీరాలలో వర్షం కురిసింది. వర్షం ఆగిన కొద్ది సేపటికే ఆకాశంలో ఇంద్రధనుస్సు పూర్తిగా ఏర్పడింది. అయితే ఆకాశంలో ఏర్పడిన ఇంద్రధనస్సు అద్భుతాన్ని ప్రజలు ఆసక్తిగా వీక్షిస్తూ బిల్డింగ్‌లు, అపార్ట్మెంట్‌ల పైకి ఎక్కి ఫోటోలు సెల్ఫీలు తీసుకున్నారు. అయితే ఆకాశంలో పూర్తిగా ఏర్పడిన ఇంద్రధనస్సును చూడటం ఇదే మొదటిసారి అని ప్రజలు అంటున్నారు.

## మోటర్ దొంగను పట్టుకున్న చందోలు పోలీసులు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: పిట్టలవాని పాలెం మండలం సంగుపాలెం,కోడూరు గ్రామాలలో నీళ్ల మోటర్, 5జి నెట్ కేబుల్ వైర్ల చోరీ కేసులో తన సిబ్బంది తో కలసి నిందితుడు బెజ్జం అశోక్ అనే వ్యక్తిని అదుపులో తీసుకొని జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించినట్లు చందోలు ఎస్ఐ స్వామి శ్రీనివాస్ తెలిపారు.

## రాష్ట్ర పాఠశాల విద్యా సర్వీసెస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా అడకా స్వాములు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: విజయవాడలో ఆదివారం జరిగిన రాష్ట్ర పాఠశాల విద్యా సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర వర్గ సమావేశం మాంటిసోరి స్కూల్ స్కూలు నందు 13 జిల్లాల అధ్యక్షుల, కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సమావేశం నందు 13 ఉమ్మడి జిల్లాల కార్యవర్గ సమావేశము నందు గౌరవ అధ్యక్షులుగా అడక స్వాములు, రాష్ట్ర అధ్యక్షురాలుగా బి.పద్మ కుమారి, కార్యదర్శిగా శ్రీనివాసరావు, ఉప అధ్యక్షులుగా ఎన్.బాలాజీ గారులను తాత్కాలిక అడహక్ బాడీ నియమించడం జరిగినది. ఈ సందర్భంగా మద్దిపాడు మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు స్వాములకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గుంటి గంగలో భక్తుల పూజలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోని ప్రముఖ పుణ్య క్షేత్రం గుంటి గంగ సన్నిధిలో గంగా భవానీ అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీ.విజయ లక్ష్మి పూజారి మెట్ల బాలరాజు, అమ్మవారి మూల విరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకులు ఎన్.కామేశ్వర శర్మ, ప్రకాశరావు శర్మ అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు, పొంగళు సమర్పించారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన అమ్మవారిని దర్శించుకోవడానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు పొంగళ్లు పెట్టి,జంతు బలులిచ్చి మొక్కులు చెల్లించారు. ఆలయ ప్రక్కన ఉన్న పుట్ట, నాగ శిలలకు భక్తులు పూజలు చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ ఈఓ పి.కార్తీక్, చైర్మన్ కొసన గురుబ్రహ్మం, ఆర్ఏ కోట శ్రీనివాసరావు, సిబ్బంది పర్యవేక్షించారు.

# క్విస్‌లో ముగిసిన అటల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

ఒంగోలు, మేజర్‌న్యూస్: క్విస్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఒంగోల్‌లో ఆరు రోజుల అటల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఇడిఎ సాధనాలను ఉపయోగించి అనలాగ్, డిజిటల్ ఐసి డిజైన్‌లో ఎమర్జింగ్ టెక్నాలజీస్ విజయవంతంగా పూర్తయింది. ఈ కార్యక్రమంలో భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుండి దాదాపు 40 మంది అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ నెల 23న ఉదయం డాక్టర్ శ్రీహరి రావు ప్రొఫెసర్, ఇసి విభాగం, ఎన్ఐటి వరంగల్, తెలంగాణ, భారతదేశం అనలాగ్ ఐసి డిజైన్స్‌పై ఉపన్యాసం ఇచ్చారు. మధ్యాహ్నం డాక్టర్ పి.శ్రీహరి డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇసిఇ, ఎన్ఐటి కర్ణాటక-సూరత్కల్ మంగళూరు- 575025, కర్ణాటక, భారతదేశం విఎల్ఎస్ఐ సిగ్నల్ ప్రాసెసింగ్ కోసం అల్గారిథమిక్ ఆప్టిమైజేషన్‌పై ఉపన్యాసం ఇచ్చారు. 24న ఉదయం డాక్టర్ ఎన్. బాలాజీ ప్రొఫెసర్, ఇసిఇ విభాగం జెఎన్‌టియుకె-కాకినాడ, ఎపి, భారతదేశం. సిగ్నల్ ప్రాసెసింగ్ అప్లికేషన్ల ఎఫ్‌పిజిఎ ఇంప్లిమెంటేషన్‌పై ఉపన్యాసం ఇచ్చారు. మధ్యాహ్నం



డాక్టర్ ఉమాకాంత నంద అసోసియేట్ ప్రొఫెసర్, డీన్, స్కూల్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇంజినీరింగ్, విట్ ఏపి విశ్వవిద్యాలయం, ఎపి, భారతదేశం. ఒక కేస్ స్టడీగా మిక్స్‌డ్ సిగ్నల్ విఎల్ఎస్ఐ సర్క్యూట్స్-ఫేజ్ లాక్డ్ లూప్ రూపకల్పనపై ఉపన్యాసం ఇచ్చారు. డాక్టర్ నందా 25న కూడా ఉపన్యాసాన్ని కొనసాగించారు. మధ్యాహ్నం తర్వాత సెషన్‌లో డాక్టర్ కె.రాజశేఖర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ (పరిశోధన),స్కూల్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, శాస్త్ర డీమ్డ్ యూనివర్శిటీ, తంజావూరు వెరిలాగ్-ఎ మోడలింగ్ గురించి వివరించింది. ఒక పరిచయం, ఇడిఎ టూల్ కాడెన్స్ అవసరం.26న ఉదయం, మధ్యాహ్నం కె.సుధీర్ కుమార్ ఎంటుపుల్ టెక్నాలజీస్ కాడెన్స్ ఇడిఎ టూల్‌ని ఉపయోగించి డిజిటల్ ఐసి డిజైన్‌పై హ్యాండ్స్ ఆన్ సెషన్‌ను నిర్వహించారు. 27న ఉదయం మరియు మధ్యాహ్నం డా.జి.శ్రీదేవి ప్రొఫెసర్, అసోసియేట్ డీన్ ఆర్ అండ్ డి, ఆదిత్య విశ్వవిద్యాలయం, కాకినాడ అకడమిక్ రీసెర్చ్ కోసం ఏఐ టూల్స్ ప్రాముఖ్యతను వివరించారు. చివరి రోజు అంటే 28న సెషన్‌కు ఎన్ఐటి వరంగల్ నుండి డాక్టర్ అమర్ ప్రకాష్ పాల్గొని విఎల్ఎస్ఐ సర్క్యూట్‌లలో ఆప్టిమైజేషన్ టెక్నిక్‌లపై ఉపన్యాసం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈసీఈ హెచ్ఓడీ డా.సి.హిమ బిందు, ఇంచార్జి ప్రిన్సిపాల్ డా.బి.వి.ప్రశాంత్, వైస్ చైర్మన్ డా.శ్రీగాయత్రీదేవి, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.ఎన్.సూర్య కళ్యాణ్ చక్రవర్తి పాల్గొని సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ 6 రోజుల ఎఫ్‌డిపి కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసేందుకు ఇసిఇ శాఖ చేపట్టిన ప్రయత్నాలను వక్తలు వివరించారు.

## 3 నుండి భైరవకోనలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విజయదశమి పండుగ సందర్భంగా ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో అక్టోబర్ 3వతేది నుండి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి నర్రా నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అక్టోబర్ 3వతేదీ గురు వా రం బాలాత్రిపురసుందరీ దేవిగా, 4వతేదీ శుక్రవారం రాజరాజేశ్వరిదేవి, 5వతేదీ శనివారం అన్నపూర్ణాదేవి, 6వ తేది ఆదివారం గాయత్రీదేవి, 7వ తేది సోమవారం మోహినీ దేవిగా, 8వతేది మంగళవారం గజలక్ష్మీదేవి, 9వ తేది బుధవారం సరస్వతీదేవి, 10వతేది గురువారం మహిషాసురమర్ధని, 11వతేది శుక్రవారం లలితాదేవి అలంకరణలు చేసి పూజలు నిర్వహించనున్నట్లు అదే విధంగా ప్రతిరోజూ అభిషేకం కుంకుమార్చన హెూమ పూజలు నిర్వహించ బడునని తెలిపారు. అదేవిధంగా 12వతేది శనివారం విజయదశమి సందర్భంగా ప్రత్యేక అమ్మవారిని విశేషాలంకరణ చేసి పూజలు నిర్వహిం చబడునని భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారి ని స్వామివార్లను దర్శించికుని దేవీశరన్న వరాత్రి ఉత్స వాలు విజయవంతం చేయాలని ఇఓ నారాయణరెడ్డి తెలిపారు.



## నూకసాని బాలాజీకి ఉప్పుగుండూరి శుభాకాంక్షలు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రకాశం జిల్లా ముద్దు బిడ్డ డా.నూకసాని బాలాజీకి హృదయపూ ర్వక శుభాకాంక్షలు తెలిపారు. మద్దిపాడు మాజీ సర్పంచ్, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుగుండూరి నాగేశ్వరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు నవులూరి శివకృష్ణ, శుద్ధపల్లి సుబ్బా రావు, శుద్ధపల్లి నరసింహారావు, తాళ్లూరు ఆంజనే యులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## మద్దిపాడుకు చేరుకున్న మహా పాదయాత్ర బృందం

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మద్దిపాడు చేరుకున్న రామన్న, వెంకన్న మహా పాదయాత్ర బృందం ఆదివారం డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ఆధ్వర్యంలో త్రివేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు ప్రతి లీపు సంవత్సరము భద్రాచలంలోని రామయ్య సన్నిధి నుండి తిరుమల శ్రీవారి సన్నిధి వరకు 619 కిలోమీటర్ల పాదయాత్ర చేసే కార్యక్రమాన్ని 2004లో ప్రారంభించి రికార్డు స్థాయిలో ఏడోసారి లోక కళ్యాణం కోసం సర్వేజనా సుఖినోభవంతు అన్న ఆర్యోక్తి అనుసరించి ఏడుకొండల వెంకటేశ్వర స్వామి సన్నిధికి చేరుకునే క్రమంలో మహా పాదయాత్ర బృందం మద్దిపాడు చేరుకుంది. టీటీడీ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల లో భాగంగా నిత్య అన్నదాన ట్రస్ట్‌కు ఉడతా భక్తిగా పది లక్షల రూపాయలు ఇవ్వదల్చామని తెలియజే శారు. ఈ యాత్ర అక్టోబర్ 7వ తారీకుకి తిరుమల చేరుకోవాలని లక్ష్యముగా జరుగుతుందని నిర్వాహకు లు తెలియజేశారు.



## వెల్లటూరులో వాహనాల తనిఖీ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: అధిక లోడుతో వాహనాల ప్రయాణం ప్రమాదకరమని భట్టిప్రోలు ఎస్ఐ ఎం శివయ్య తెలిపారు. ఆదివారం సాయం త్రం వాహనాల తనిఖీలలో భాగంగా భట్టిప్రోలు మండలంలోని వెల్లటూరు గ్రామంలో వాహనాల తనిఖీని ఎస్సై తన సిబ్బందితో వెల్లటూరు సెంటర్లో నిర్వహించారు. ఆటోలలో అధికలోడుతో వెళుతున్న ప్రయాణికులను ఆపి, అధిక లోడు వల్ల ప్రమాదాల గురించి ఆయన వివరించారు.ద్విచక్ర వాహనాలు తదితర వాహనాలను తనిఖీ చేసి సరైన పత్రాలు లేని వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు.ఆటోలలో అనుమ తికి మించి ప్రయాణికులను గాని, వ్యవసాయ కూలీలను గాని ఎక్కించి నడుప రాదని ఆయన తెలిపారు.

## జిల్లా గ్రంథాలయంలో చదవడం మాకిష్టం

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాల యంలో ఉప గ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి పర్యవేక్షణలో చదవటం మా కిష్టం కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలతో పుస్తక పఠనం చేయించడం జరిగినది. తదుపరి జాలాది మోహన్ (కవి, రచయిత, వ్యక్తిత్వ వికాస కులు) పిల్లల చేత దేశ నాయకుల జీవిత చరిత్రలకు సంబంధించిన కథలు చదివించడం, కథలు చెప్ప డం జరిగింది. తదుపరి పిల్లలు వారికి వచ్చిన, నచ్చిన వివిధ రకాలైన చిత్రాలు గీయటం జరిగింది. చక్కగా డ్రాయింగ్ వేసిన పిల్లలకు వచ్చే ఆదివారం నిర్వహి ంచు చదవడం మాకిష్టం కార్యక్రమంలో బహుమ తులు ఇవ్వడం జరుగుతుందని ఉపాధ్యా యులు జాలాది మోహన్ తెలియజేశారు. వివిధ రకాలైన పుస్త కాలు చదివి ఎంతో విజ్ఞానాన్ని సంపాదించు కోవచ్చు అని, పుస్తకాల చదవడం ఎంత గొప్ప అవస రమో అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది కె.సంపూర్ణమ్మ, డి.సందీప్, పి.ఇమ్మానుయేలు, పాఠకులు పాల్గొన్నారు.



## ఏపి ప్రభుత్వ కాలేజ్ నాన్ టీచింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక

ఒంగోలు, మేజర్‌న్యూస్: నూతనంగా ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ కాలేజ్ నాన్ టీచింగ్ అసోసియేషన్ జి.సి. యన్.టి.ఎ ఏర్పాటు నిమిత్తం ఆదివారం ఒంగోలులోని ఏనుగు చెట్టు వద్ద అను మిని ఫంక్షన్ హాల్ నందు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ కాలేజ్ నాన్ టీచింగ్ సిబ్బందికి ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలకు పరిశీలకులుగా డాక్టర్ ఎన్.ఏడు కొండలు, గవర్నమెంట్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా వారు, డాక్టర్ ఎన్.తిరుపతిస్వామి, గవర్నమెంట్ కాలేజ్ గజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ ప్రకాశంజిల్లా వారు వ్యవహరించియున్నారు. అందులో భాగంగా



గవర్నమెంట్ కాలేజ్ నాన్ టీచింగ్ సిబ్బంది అందరూ పాల్గొని ఏకగ్రీవంగా ఈక్రింది సభ్యులను వివిధ హెూదాలలో ఎన్నుకున్నారు. దిగువ ఎన్నుకో బడిన ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ కాలేజ్ నాన్ టీచింగ్ అసోసియేషన్ బాధ్యులు వారి హెూదాలో సంఘ రాజ్యాంగ బద్ద నియమం ప్రకారం అక్టోబర్ 2024- నుంచి అక్టోబర్ 2027 వరకు కొనసాగుతారని వెల్లడించారు. ప్రెసిడెంట్ డేగ రాంబాబు, జనరల్ సెక్రటరీ పైడి రమేష్, వైస్ ప్రెసిడెంట్ గడ్డం శ్రీనివాసరావు, కె.సుల క్షణ, ట్రెజ రర్ కె.సుశీల, అసోసియేట్ ప్రెసిడె ంట్ జి.ప్ర భాక రరావు, ఉమెన్ సెక్రటరీ సి.హెచ్.తేరేజా రాణి, జా యింట్ సెక్రెటరి యన్.శ్రీనివాసులు, బి.సునీత, వి.వి జయ్, ఈసి మెంబర్స్ యస్.కె.బాషా, పి.కాశ మ్మ, బి.మోజెస్, టి.ధనలక్ష్మి జె.నాగరాజులను ఎన్నుకు న్నారు.

## రూరల్ సీఐ శేషగిరికి అభినందనలు




చీరాల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ, బిసి మైనారిటీస్ ఐక్యవేదిక సభ్యులు చీరాల రూరల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సిఐ శేషగిరిని కలిసి శాలువా కప్పి పూలమాలతో బొకే అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి, ఐక్య వేదిక బాపట్ల జిల్లా అధ్యక్షుడు కొణిదల విజయ్ బాబు, సభ్యులు బండారు చంటిబాబు, వై.అనిల్, బుజ్జి కొమ్మాలపాటి, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు రూ.111116లు సాయం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో విజయవాడ తుఫాను వరద బాధితుల సహార్థం రూ.1,11116లు విరాళాలు వ సూలు చేసి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డికి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, కందుల వెంకట సుబ్బారెడ్డి, సుమిత్రా తిరుపతిరెడ్డి, సీతారాంపురం గ్రా మ టీడీపీ నాయకులు, కోటగుండ్ల రేసు నాయకులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై సంపత్ కుమార్‌ని కలిసిన టీడీపీ నాయకులు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల నూతన ఎస్ఐగా సంపత్ కుమార్ కొద్ది రోజుల క్రితం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పుల్లలచెరువు సర్పంచ్ ఓబులు, పుల్లలచెరువు ఎంపీటీసీ1 రాధాకృష్ణ, మాజీ ఎంపీటీసీ ఇదెమ్మ, గజ్వల్లి భాస్కర్, కుమారస్వామి, బడిపాటి ఆంజనేయులు ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యునెస్కో వాస్తు పండిట్ 'వంగర' పుట్టినరోజు వేడుకలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వాస్తు సామ్రాట్, యునెస్కో వాస్తు పండిట్ అవార్డు గ్రహీత బ్రహ్మశ్రీ వంగర చలమయ్య సిద్ధాంతి 70వ జన్మదిన వేడుకలు ఆదివారం భట్టిప్రోలు టి.ఎం.రావు ఉన్నత పాఠశాలలో ప్రముఖ దినపత్రిక విలేఖరి నందం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు, వివేకానంద విగ్రహ సాధన కమిటీ సభ్యులు, ఉపాధ్యా యులు,ఆయన శిష్యులు, అభిమానులు ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో రమణ మల్లికార్జున, తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందలూరు రామకోటేశ్వరరావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రామనాథం రామకృష్ణ, ఉపాధ్యాయు లు రావూరి సత్యనారాయణమూర్తి, కొక్కిలి గడ్డ నాగ రమేష్, బండారు శ్రీనివాసరావు, పాత్రికేయులు వూట్ల పూజ్య నరసింహారావు,శిష్యులు పోలన శివ శంకరరావు, గోలి ధర్మారావు,తిరువీధుల కాళిదాసు పాల్గొన్నారు.

# అయ్యవారిపల్లిలో పోలేరమ్మ పొంగళ్ళు



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ అంకాలమ్మ పోలేరమ్మ పోతురాజు దేవస్థానంలో 41రోజుల పొంగళ్ళు భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఆలయ సిద్ధాంతి పరాంకుశ శ్రీనువాసాచార్యులు ఆధ్వర్యంలో ఆదివారం పోలేరమ్మ అమ్మవారికి పొంగళ్ళు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. 41 రోజుల పోలేరమ్మ పొంగళ్ళు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యారవ శ్రీనువాసులు, బొల్లా నరసింహారావు, షేక్ జంషీర్ అహ్మద్, మార్నేని రామకృష్ణ, మార్నేని మాల్యాద్రి, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనువాసులు, సయ్యద్ అమీర్ బాబు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), షేక్ ఖాజారంతుల్లా, ఇర్రి కోటిరెడ్డి, మన్నం రమణయ్య, దేవరపు మాల్యాద్రి, గోళ్ళ వీరబాబు, మండ్లా రవణయ్య, గుత్తి మహేష్, దగ్గుల రవీంద్రారెడ్డి, పునాటి వెంకటేశ్వర్లు, మద్దిశెట్టి రమాదేవి, ఓరుగంటి సుబ్బమ్మ, వడ్లమూడి ఈశ్వరమ్మ, రహిమాన్, నల్లబోతుల నాగరాజు, ఖాజా, కోటపాటి రాము, చలపతి, వేమూరి నవీన్, కోటపాటి రాజా, కోటపాటి వెంకటేశ్వర్లు అనపర్తి శశి, గుర్రాల నాగేశ్వరరావు, రేగలగడ్డ కోటయ్య, పునుగుబాటి మాల్యాద్రి, కొప్పల్లి నాగేశ్వరరావు, నాగరాజు, కందుల పిచ్చిరెడ్డి బాసు శ్రీనువాసులురెడ్డి, జింకా మధు, చీమలదిన్నె రవీంద్ర, మన్నం వెంకటేశ్వర్లు, మార్నేని మాలకొండయ్య, బోడా ఆంజనేయులు, బోడా మహేంద్ర, బండారు రాజా, ఎదురూరి గురునాథం, రేగలగడ్డ మాల్యాద్రి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మెగా కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన



చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలో జరిగిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. జిల్లా అంధత్వ నివారణ సంస్థ, శంకర్ కంటి ఆసుపత్రి గుంటూరు వారి సంయుక్త ఆధ్వర్యంలో ఎన్నారై డాక్టర్ చుండూరి నాగేశ్వరావు, లలిత దంపతులు సహకారంతో జరిగిన ఈ శిబిరంలో 430 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో 96 మందికి కంటి పరీక్షలు అవసరని గుర్తించారు. శంకర్ నేత్రాలయం నుంచి ప్రత్యేక వైద్య బృందం వచ్చి కంటి నరములు, రెటీనా పరీక్షలతో పాటు, షుగర్, బిపి పరీక్షలు చేశారు. తొలిత 30 మందిని ఆపరేషన్లు నిమిత్తం గుంటూరు ఆసుపత్రికి తరలించారు. మిగిలిన వారికి రెండు రోజుల్లో ఆపరేషన్లు చేస్తామన్నారు. మూడేళ్లగా శిబిరం ఏర్పాటు చేస్తున్నామని ఇప్పటి వరకు సుమారు 400 మందికి ఉచితంగా ఆపరేషన్లు చేశామని నిర్వాహకులు శ్రీరాం సురేష్ తెలిపారు. దాత ఎన్నారై నాగేశ్వరావు సహకారంతో ఉచితంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో శ్రీరాం సురేష్, శ్రీరాం వేణుగోపాల్, రత్నాకర్, మంచికంటి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణకు వ్యతిరేకించండి ఐక్యతను చాటండి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: దళితులు వర్గీకరణను వ్యతిరేకించి ఐక్యతను చాటాలని ఏడిపిఎస్ రాష్ట్ర నాయకులు చదలవాడ బాల గురవయ్య, ప్రముఖ న్యాయవాది యర్రజాల బాల నారాయణ అన్నారు. ఆదివారం వెలిగండ్ల మండలంలోని మరపకుంట్ల, జిల్లాలపాడు గ్రామాలలో ఎస్సీ వర్గీకరణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్రవర్ణాలు దళితులు మధ్య చిచ్చుపెట్టి పబ్బం కడుక్కునేందుకు రాజకీయ లబ్దిపొందేందుకు ప్రయత్నిస్తున్నాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్ష కార్యదర్శులు కొటికల బాలబాదుర్ల, కోటపాటి రమణ, ఉపాధ్యాయులు పెనుమాల చినమాల కొండయ్య, యర్రజాల శేషయ్య ,యర్రగుంట్ల కళ్యాణ్ బాలయ్య, పోకూరి ఆదినారాయణ, వీరమాసు కేశవ నారాయణ, పెనుమాల విష్ణు నారాయణ, ఎర్రగుంట్ల చెన్నకేశవులు, ఎర్రజాల బాలయ్య, కొటికల బాల చెన్నయ్య, పెనుమాల చిన రాయుడు యర్రగుంట్ల ప్రసాదు, మరపగుంట్లలో గొర్రుముచ్చు రమణయ్య, శెట్టి రామచంద్రయ్య, కొటికల కొండయ్య, డీలర్ పెనుమాల బాల చెన్నయ్య పాల్గొన్నారు.

# శ్రీనారాయణస్వామి దేవస్థానంలో విశేషపూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేక విగ్రహానికి పంచామృత ఫలాభిషేకం పూజలు దేవస్థానం ప్రధాన అర్చకులు యం.సత్యనారాయణశర్మ ఆధ్వర్యంలో అర్చకబృందం నిర్వహించారు. అనంతరం స్వామివారిని ఇతరదేవతామూర్తులను పట్టు వస్త్రాలు పూలమాలలతో విశేషాలంకరణ చేసి పూజలను ఘనంగా నిర్వహించారు. గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులతో స్వామివారికి మేళతాళాలు భక్తుల నామస్మరణలతో మహా నైవేద్యం సమర్పించి అనంతరం పూజలుచేసి కర్పూరహా రతులు ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు, వ్యవస్థాపక అధ్యక్షుడు కొమ్మినేని చినఆదినారాయణ, యారవ శ్రీనివాసులు, కె.వెంకటరావు, భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## కిట్స్‌లో డేవాప్స్‌పై వర్క్‌షాప్




మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మేషన్ లెర్నింగ్, 3వ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు వారం రోజులు పాటు డేవోప్స్‌పై వర్క్కుషాప్ నిర్వహించినట్లు కళా శాల సెక్రటరీ, కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య ఒక ప్రకట నలో తెలియజేశారు. ఈ వర్క్ షాపునకు రిసోర్స్ పర్సన్స్‌గా పి.గగన్ కుమార్, సి.హెచ్.తేజ, పి.రామ్ కుమార్‌లు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు గితబ్బు, జెన్కిన్స్, డాకర్, స్ప్లంక్‌పై వర్క్ షాప్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిఎస్సి విభాగపు అధిపతి డాక్టర్ జె.వి.అనిల్ కుమార్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ అధిపతి ఏ.అమృతవల్లి మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, ఆర్టిఫిషల్ ఇంటలిజెంట్ విద్యార్థిని విద్యార్థులకు డేవాప్స వర్క్‌షాప్ నిర్వహించామని, అలానే సాఫ్ట్వేర్ ఉద్యో గం పొందుటకు కావలసిన స్కిల్స్ నేర్పించామని తెలిపారు. వర్క్ షాప్ ముగింపు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగ నాయకులు, కళాశాల ఏవో బి.ప్రభాకర్, సిఎస్సి, ఆర్టిపిసిఎల్ ఇంటిలిజెన్స్ ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బం ది, విద్యార్థినీ విద్యార్థు లు పాల్గొన్నారు.

## వెంకయ్య ఆశ్రమంలో అన్నదానం



మార్టూరు, మేజర్‌న్యూస్: గవర్నమెంట్ హాస్పిటల్ పక్కన రోడ్‌లోనే వెంకయ్య ఆశ్రమంలో మార్టూరు వాస్తవ్యులు కన్నెగంటి సుశాంక్ చౌదరి పుట్టినరోజు సందర్భంగా తండ్రి కన్నెగంటి శ్రీకాంత్, తల్లి అనూష, తాతయ్య కన్నెగంటి శ్రీనివాసరావు (కూరగాయల మార్కెట్ మాజీ ప్రెసిడెంట్) నానమ్మ పద్మ మరియు కుటుంబ సభ్యులు ఆశ్రమంలో వృద్ధు లకు అన్నదానం చేశారు. స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. శ్రీనివాసరావు మాట్లా డుతూ ఆశ్రమానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అంది స్తామని తెలి పారు. ఆశ్రమ అధ్యక్షుడు తన్నీరు శివ రాజేష్ దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

## పదవీవిరమణ వేడుకల్లో సర్పంచ్ కుటుంబసభ్యులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఆదివారం నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండల విద్యాశాఖ అధికారిగా పనిచేసి పదవీ విరమణ చేస్తున్న షేక్ షాబుద్దీన్ ఉద్యోగవిరమణ వేడుకల్లో మండలంలోని కోవిలంపాడు పంచాయతీ సర్పంచ్ షేక్ ఖాదరబీ బుజ్జి కుటుంబసభ్యులు షేక్ సద్దాం, పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడుగా ఉద్యోగంలో చేరిన వివిధ పాఠశాలల్లో పనిచేసి ఆయా గ్రామాల ప్రజల అభినందనలు అందుకుని మండల విద్యాశాఖ అధికారిగా విశేష సేవలు అందించి అందరి మన్ననలు పొందిన షాబుద్దీన్ ను సద్దాం కుటుంబసభ్యులు సన్మానించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

## వైద్య శిబిరానికి విశేష స్పందన



కొండేపి, మేజర్‌న్యూస్: మండలంలోని కట్టావారిపాలెం గ్రామంలో స్తానిక స్వచ్ఛంద సంస్థ మన ఊరి ఆరోగ్య వికాసం ఆధ్వర్యంలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించి 36 మందికి ఉచిత వైద్య పరిక్షలు చేశారు. ఒంగోలు దేవి ఆసుపత్రి వైద్యులు డా.కంకణాల కృష్ణ మోహన్, ఆసుపత్రి సిబ్బంది శిబిరంలో పాల్గొన్నారు. డా.కృష్ణ మోహన్ మాట్లాడుతూ బి.పి,షుగరు వ్యాధులు మామూలు వ్యాధుల వలే జబ్బులు కాదనీ శరీరంలో కొన్ని గ్రంధులు సరిగా పనిచేయక పోవడం మరియు ఇతర సాంకేతిక కారణా వలన ఏర్పడే లోపాలని అన్నారు. అప్పుడప్పుడు షుగరు, బిపి పరీక్షలు చేయించుకుని రోగ నిర్ధారణ చేయించుకోవడం ముఖ్యమని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొక్కిసం సుబ్బారావు, రావెళ్ళ చెంచు రామయ్య, వీరమోసు మస్తానరావు, మానికొండ వెంకటేశ్వర్లు, ఆరోగ్య భవనం దాత గుంటుపల్లి పద్మావతి, గ్రామ ప్రజలు, స్వచ్ఛంద కార్యకర్తలు శిబిరంలో పాల్గొన్నారు.

# ఫరెవర్ స్టార్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ అందుకున్న డా. మద్దాలి




చీమకుర్తి, మేజర్‌న్యూస్: జె.ఎస్.ఆర్. టేబుల్ వెల్ఫేర్ ట్రస్ట్ అండ్ ఎల్.సి.ఎస్.ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో చీమకుర్తి పట్టణానికి చెందిన శ్రీ అభయ సేవ ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా. మద్దాళి మాధవరావుకు ఫరెవర్ స్టార్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌తో పాటు బంకింగ్ ఛందర్ చటర్జీ జాతీయ స్ఫూర్తి సేవా పురస్కారంను జాతీయ మానవ హక్కుల రాష్ట్ర అధ్యక్షులు జాడ సురేష్ బాబు, ఏషియన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ మన్నే మానస, శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ఫౌండర్ చాపల వంశీకృష్ణ, కొత్తపట్నం తహసిల్దార్ పిన్నిక మధుసూదన్‌రావు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తారకనాథ్ లెక్చరర్ విజయలక్ష్మి, మధురశ్రీ ,మధు కృష్ణ దోస్తీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు షేక్ మహబూబ్ గుంటూరు ఆక్స్ఫర్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ పద్మావతి పద్మావతి సామాజికవేత్త అల్లూరి రవికిరణ్, కార్యనిర్వాహకులు లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా సెక్రెటరీ బుచ్చెశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిధులుగా ఎన్.హెచ్.ఆర్.ఓ. వర్కింగ్ ప్రెసిడెంట్ సజ్జ సతీష్ ఎన్.హెచ్.ఆర్.ఓ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.శేఖర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జె ఎస్ ఆర్ చారిటబుల్ వెల్ఫేర్ ట్రస్ట్ అండ్ ఎల్సిఎస్ ఫౌండేషన్ హైదరాబాద్ వారు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా చీమకుర్తికు చెందిన డాక్టర్ మద్దాలి మాధవరావు ఇప్పటివరకు 4000 సేవా కార్యక్రమాలతో పాటు, 640 పురస్కారాలు తో పాటు రజక పత్రాలు 30, 25 స్వర్ణ కంకణాలు 25 నంది పురస్కారాలు, ఆరు గౌరవ డాక్టరేట్స్ అందుకోవటం తో పాటు 50 బిరుదులు, లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డ్స్ 45 అందుకోవడం గొప్ప విషయమని,కేవలం మాధవరావుకే సాధ్యమవుతుందని అన్నారు. మద్దళి చేస్తున్న సేవలను గుర్తించి జాతీయం కూచిపూడి నాట్య సమ్మేళనంలో పొట్టి శ్రీరాములు స్ఫూర్తి సేవ పురస్కారము, స్వర్ణకంకణము, అవార్డుల విన్నర్ జ్ఞాపికలతో పాటు ప్రశంస పత్రాలు ఫౌండేషన్ సభ్యులు అందజేసి మాధవరావుకు ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయనను సత్కరించి మేమెంటో, సర్టిఫికెట్, అందజేసి గౌరవ సన్మానం చేశారు.

ఈ కార్యక్రమంలో విద్యావేత్త డాక్టర్ కొలకలూరి రవిబాబు, కళా విభూషణ్ సామ్రాట్, సినిగేయ రచయిత డాక్టర్ మధుర శ్రీ, షేక్ నాసిర్ అహ్మద్‌తోపాటు మద్దాలకి పలు స్వచ్ఛంద సంస్థలు, జిల్లాలోని కళాకారులు, అభిమానులు పలువురు బ్రాహ్మణసంఘం నాయకులు అభినందనలు తెలియజేశారు.

# 'గుర్రం జాషువా'కు ఘన నివాళులు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి క్రిస్టియన్ పాలెం కమిటీ హాల్లో మహాకవి కవికోకిల అయిన గుఱ్ఱం జాషువా 129 జయంతి సభ ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, ఎంఈఎఫ్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరిగినది. చీమకుర్తి మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు జడ విజయకుమార్ మాదిగ అధ్యక్షతన ముఖ్య అతిథిగా రామారావు, ప్రకాశం జిల్లా నాయకులు తోరటి ఆనంద్‌మాదిగ, జాతీయ నాయకుడు బొంత యేసుదాసు, కోటేశ్వరరావు, ఏపీటీఎఫ్ కార్యదర్శి హరిబాబు పాల్గొని మహాకవి గుఱ్ఱం జాషువా గారి గురించి కవిత్యాలు మరియు పాటలు జీవితం గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బట్టి సాల్మన్‌మాదిగ, లాయర్ బాబూరావు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కర్ణ ప్రసాద్, బిరుదులు లింగయ్య, పటిబండ్ల బిక్షలు, తాతపూడి కొండయ్య, పాటిబండ్ల వంశీ, జక్రయ్య, గంగయ్య, రాజసులోచన, బాబూరావు, తెల్ల వేంకటేశ్వరలు, బొమ్మల అంకయ్య, రత్నం మాదిగ,ఆదం, విజయ, చిరంజీవి, మురళీ, యోబు, కరణ ప్రేమ్ కుమార్, గ్రామంలోనీ మహిళలు, యువకులు ,విద్యార్థులు ఎంఆర్పీఎస్ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని మహాకవి గుఱ్ఱం జాషువా జయంతి వేడుకలు ఘనంగా నివాళుర్పించారు.

# టూరిజం కార్పొరేషన్ చైర్మన్ బాలాజీని కలిసిన యాదవ సంఘం నాయకులు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులో రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీని ఆదివారం టిడిపి బాపట్ల సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావులపల్లి వెంకట సురేష్ బాబు ఆధ్వర్యంలో సంతనూతలపాడుకు చెందిన యాదవ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. మొదట సోషల్ మీడియా కోఆర్డినేటర్ సురేష్ బాబు రాష్ట్ర చైర్మన్ బాలాజీకి పుష్యగుచ్చం అందజేసి అభినందించారు. తదుపరి యాదవ సంఘం నాయకులు సురేష్ ఆధ్వర్యంలో నూతన చైర్మన్ బాలాజీని సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు నల్లగట్ల సుబ్బారావు, మాజీ అంకాలమ్మ ఆలయ చైర్మన్ నల్లగట్ల శ్రీనివాసరావు, యాదవ సంఘం నాయకులు స్థానకాలు, బాపట్ల ఆంజనేయులు, బత్తుల సుబ్బారావు, బొడ్డు నాగార్జున, మనీ, ప్రసాదు, బాలకృష్ణ, తిరుమల పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్‌లో తహసీల్దార్ ఆదిలక్ష్మి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఆదివారం తహసీల్దార్ వేమూరి ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎంతో కాలంగా రెవెన్యూ కార్యాలయంలో పేరుకుపోయిన చెత్త చెదారాలను తొలగించారు. స్వయంగా తహసిల్దార్ ఆదిలక్ష్మి, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది ఫ్యాన్సు, రూములు, అలమరులు, కార్యాలయ ప్రాంగణాలను శుభ్రపరిచారు. ఉదయం నుండి సాయంత్రం వరకు తహసిల్దార్ ఆదిలక్ష్మి పర్యవేక్షణలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టారు.

## కిసాన్ మోర్చా జిల్లా ఆర్గానిక్ సెల్ కన్వీనర్‌గా చెట్టూరి బాదుల్ల నియామకం



పొదిలి, మేజర్‌న్యూస్: బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ కన్వీనర్‌గా పొదిలికి చెందిన చెట్టూరి బాదుల్ల నియమి తులు అయ్యారు. బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షులు బొంతల కృష్ణ ఆదేశాలు మేరకు బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ కన్వీనర్‌గా చెట్టూరి బాదుల్ల నియమించి నట్లు కిసాన్ మోర్చా జిల్లాప్రధానకార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు.

## 1న అండర్-14, 17 బాల బాలికల టెన్నిస్ పోటీలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్:స్థానిక శాప్‌టెన్నిస్ కోర్టులో అక్టోబర్ 1న ఉద యం 10 గంటలకు జరుగుతాయని స్కూల్ గేమ్స్ మండల, నియోజక వర్గ కో ఆర్డినేటర్‌లు జి.శోభన్ బాబు, స్వర్ణ శ్రీనివాస రెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ 14లో పాల్గొను వారు 1.1.2011 తర్వాత, అండర్ 17లో పాల్గొను వారు 1.1.2008 తర్వాత పుట్టి వుండాలని తెలిపారు. అలాగే పోటీలో పాల్గొను వారు అడ్మిషన్ నంబర్, పెన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలు ఆయా ప్రధానోపాధ్యాయులతో ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకొని పాల్గొనాలని తెలిపారు.

## 3న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం


చీమకుర్తి, మేజర్‌న్యూస్: మూడో తేదీ చీమకుర్తి మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన జరుగు తుందని ఎంపీడీవో రాఘవేంద్ర తెలిపారు.

# బిపిసిఎల్ పనులను అడ్డుకున్న రైతులు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మైనంపాడు గ్రామంలో ఆదివారం బిపిసిఎల్ పనులను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. రైతులకు సెంటుకు 25 వేల రూపాయలు ఇచ్చి పైపు లైన్ పనులను చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావులు డిమాండ్ చేశారు. రైతులకు నష్ట పరిహారం ఇవ్వకుండా బిపిసిఎల్ పైప్ లైన్ పనులను చేపట్టడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. బిపిసిఎల్ పైపులైన్‌కు 16 మీటర్లు వెడల్పుతో భూమి అవసరమన్న విషయాన్ని రైతులకు కంపెనీ వారు నేటి వరకు చెప్పకపోవడం మరింత దారుణమన్నారు. రైతులకు పంట నష్ట పరిహారంతో పాటు పూర్తి నష్ట పరిహారాన్ని చెల్లించవలసిన అవసరం ఉందన్నారు. పల్నాడు జిల్లాలో దీనికి సంబంధించి రైతులకు పూర్తి నష్టపరిహారాన్ని చెల్లించి పైపులైన్ పనులను చేపట్టారన్నారు. దీనిపై పెర్ణమిట్ట చెరువులో బీపీసీఎల్ పైపులైన్ వేయకుండా రైతులు అడ్డుకొని పోరాటం చేస్తున్నారన్నారు. తక్షణమే దీనికి ప్రభుత్వం, ఆయా కంపెనీ వారు స్పందించి రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కిలారి పెద్దబ్బాయి, అన్ను సుబ్బారావు, కే.హనుమంతరావు, బి.సుబ్బారావు, గుండవరపు రామయ్య, ఆళ్ల అంజయ్య పాల్గొన్నారు.

# సకాలంలో వైద్యం అందక వ్యక్తి మృతి: శంకర్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో యాక్సిడెంట్‌లో గాయపడిన జంగం నిరంజన్ 12 సం.రాలు ఆదివారం వైద్యం సమయానికి అందక, సమయానికి వైద్యులు అందుబాటు లేక పోవడం చాలా బాధాకరం, ప్రైవేటు ఆసుపత్రికి తరలిస్తూ మరణించడం, ప్రతి సారి ఈ విధంగా వైద్యుల నిర్లక్షం చాల బాధాకరం. ఈ అంశాన్ని వైద్యశాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్‌కి దృష్టికి తీసుకు వెళ్తాం బాధ్యులుపై చర్యలు తీసుకోవాలని ఎన్డీఏ కూటమి తరుపున కోరారు. అంతే కాకుండా బాధిత కుటుంబానికి భారతీయ జనతా పార్టీ ఏళ్ల వేళలలా అన్ని విధాల అండగా ఉంటుంది అని అపిసెట్టి ఉదయ్ శంకర్ భారతీయ జనతాపార్టీ పట్టణ అధ్యక్షులు తెలియచేశారు.

# అరిస్టాటిల్ కుటుంబానికి ఆర్థిక చేయూత



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సభకు వచ్చి ప్రమాదవశాత్తు మరణించిన జెట్టి అరిస్టాటిల్ తల్లి కల్పనకి దళితనేత నీలం నాగేంద్రం రూ.25వేలు ఆర్థిక సహకారం అందించారు. ఈనెల 14వ తేదీన ఒంగోలు అంబెడ్కర్ భవన్‌లో జరిగిన ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సభకు విచ్చేసి తిరిగి వెళ్తూ ప్రమాదవశాత్తు మరణించాడు. ఇతని తండ్రి సుబ్బారావు చాలా కాలం క్రితం మరణించాడు. పెద్ద కొడుకు ఎడిషన్ నిరుద్యోగి వీరిది చాలా పేద కుటుంబం. సామాజిక చైతన్యం కలిగిన వీరి తండ్రి సుబ్బారావు తన పిల్లలు ఇద్దరికి ఏడిసన్, అరిస్టాటిల్ అని పేరు పెట్టుకున్నాడు. ఈనెల 22వ తేదీన ఒంగోలు అంబెద్కర్ భవన్‌లో జరిగిన మాలల ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సభలో దళిత నేత నీలం నాగేంద్రం ప్రకటించిన విధంగా వారం రోజుల తర్వాత కందుకూరు వెళ్లి స్థానిక సామాజిక వేత్త అంబెద్కరిస్ట్ పాలేటి కోటేశ్వరరావు సమక్షంలో రూ 25 వేల ఆర్థికసాయం అందజేశారు.

ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కాసుకుర్తి ఆమెన్ రాజు, కాకుమాని, మక్కెన వరకుమార్ పాల్గొన్నారు.

# పాలకుల నిర్లక్ష్యంతో వెలుగొండ ప్రాజెక్ట్ నత్తనడక

## అక్టోబర్ 8న మార్కాపురంలో రౌండ్ టేబుల్ సమావేశం

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య



పామూరు, మేజర్‌న్యూస్: పాలకుల నిర్లక్ష్యంతో గత 26 సంవత్సరాల నుంచి వెలిగొండ ప్రాజెక్టు నత్తనడకన జరుగుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. పట్టణంలో జరుగుతున్న సిపిఐ జిల్లా స్థాయి వర్క్ షాప్ ఆదివారం సాయంత్రం ముగిసింది. ముగింపు సభలో గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ అక్టోబర్ 8న మార్కాపురంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో పాలకుల వాగ్దానాలు నీటి మీద రాతలుగా మారుతున్నాయన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి అవుతుందో అర్థం కాని స్థితిలో ఉందన్నారు. వరదలు కారణంగా లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నేపల్లి లక్ష్మీనారాయణ, సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్, వజ్రాల సుబ్బారావు పాల్గొన్నారు.

## 'మనీ మ్యూల్స్' సైబర్ నేరగాళ్ళ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:జిల్లా ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: కొట్టేసిన డబ్బులు, తాము దొరక్కుండా ఉండటం కోసం 'మనీ మ్యూల్స్' సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచించారు. ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా పలు జాగ్రత్తలను తెలియజేశారు. మీ బ్యాంకు అకౌంట్‌ని వేరేవాళ్ళు ఆపరేట్ చేయడం లేదా కమిషన్ తీసుకొని మీ అకౌంట్ ని రెంట్‌కి ఇవ్వడాన్ని మనీ మ్యూల్స్ అంటారని తెలిపారు. సైబర్ నేరగాళ్ళు, నిరక్షరాస్యులని, నిరుద్యోగులని, ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నవారిని టార్గెట్ చేసుకొని, వాళ్ళకి డబ్బు ఆశ చూపి వాళ్ళ చేత అకౌంట్ ఓపెన్ చేపించి, ఆ అకౌంట్స్‌ని క్రైమ్ చేయడానికి ఉపయోగిస్తున్నారని తెలిపారు. సైబర్ నేరగాళ్ళు గవర్నమెంట్ పథకాలకు అప్లై చేయాలని చెప్పి, ప్రజల వద్దనుండి డాకుమెంట్స్ సేకరించి, వాళ్ళకి తెలియకుండానే అకౌంట్స్ ఓపెన్ చేపిస్తున్నారు. డబ్బులు పోగొట్టుకున్న వాళ్ళు, కంప్లైంట్ చేసినప్పుడు, చాల కేసుల్లో అమాయకుల అకౌంట్లు, అకౌంట్ రెంట్‌కి ఇచ్చిన వాళ్ళు ఇరుక్కుంటున్నారు, వాళ్ళ అకౌంట్స్ ఫ్రీజ్ అవుతున్నాయి, కొన్నిసార్లు అరెస్ట్ కూడా అవుతున్నారని పేర్కొన్నారు.

**జాగ్రత్తలు....**

1.మనీ మ్యూల్‌గా పనిచేయడం తీవ్రమైన నేరం అని గుర్తు పెట్టుకోండి, అది మీకు తెలిసి చేసిన కానీ, తెలియకుండా చేసిన కానీ నేరమే

2.పార్ట్ టైం జాబ్ అని చెప్పి మీ అకౌంట్ వాడుకోవడానికి ఇస్తే ఎక్కువ డబ్బు ఇస్తామని ఎవరైనా సంప్రదిస్తే పోలీసులకి తెలియజేయండి.

3.మీకు తెలియని వారి నుండి డబ్బు స్వీకరించడం లేదా ఫార్వార్డ్ చేయడం వంటివి చేయకండి.

4.మీ బ్యాంకు ఖాతాల వివరాలను, మీ ఆధార్ కార్డు, పాన్ కార్డు డాకుమెంట్స్ , మీకు తెలియని వాళ్ళతో పంచుకోవద్దు.

5.కొందరు వాళ్ళు చేసేది నేరం అని తెలిసి కూడా చేస్తుంటారు, వాళ్ళ అకౌంట్స్ ఫ్రీజ్అయి, వారి సొంత డబ్బులు కూడా పోగొట్టుకొని, అరెస్ట్ అయి జైలు కి వెళ్ళే ప్రమాదం ఉంది అని గుర్తు పెట్టుకోండి.

6.మనీ మ్యూల్స్‌గా ఉండకండి, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి, అలాగే ప్రకాశం పోలీసులు చెప్పే విషయాలని మీ ఇంట్లో వాళ్ళకి, స్నేహితులకి షేర్ చేసి సైబర్ క్రైమ్ అవార్నేస్ ప్రోగ్రాంలో భాగస్వాములు కావాలని ఎస్పీ దామోదర్ కోరారు.

## నూకసానిని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు






పొదిలి, మేజర్‌న్యూస్:ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీని ఆదివారం టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు నూకసాని బాలాజీకి శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. నూకసాని బాలాజీని మర్యాద పూర్వకంగా కలిసిన వారిలో మాజీ సర్పంచ్ స్వర్ణగీత న్యాయవాది స్వర్ణ వెంకటేశ్వర్లు కంచర్ల శ్రీనివాసులు షేక్‌ఖాసిం ఉన్నారు.

## విద్యార్థులు సమాజాభివృద్ధికి దోహదపడాలి

**అసిస్టెంట్ ప్రొఫెసర్ హర్ష ప్రీతం దేవకుమార్ పిలుపు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : విద్యార్థులు చదువుతోపాటు సమాజాభివృద్ధికి దోహదపడాలని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ప్రకాశం జిల్లా జనరల్ కౌన్సిల్ ఒంగోలులోని మాదాల నారాయణ స్వామి భవనంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య ఉపన్యాసకులుగా విచ్చేసిన హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే అన్ని రంగాలలో విద్యార్థులే కీలకమని, భారతదేశంలో కూడా ఉన్న సహజ వనరులను ఉపయోగించుకొని విద్యార్థులు ముందుకెళ్తున్నారన్నారు. సమాజ శ్రేయస్సు కొరకు ఏ పోరాటం చూసిన విద్యార్థులే కీలకమన్నారు. సామాజిక సంఘసంస్కర్తలు అయిన జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సహిత్ భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఫియ నాయకులు ఎం.రాఘువరావు, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రాజశేఖర్‌లు మాట్లాడారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం జిల్లా అధ్యక్షులుగా సిహెచ్.శ్యామ్, జిల్లా కార్యదర్శిగా జల్లి.వెంకటేష్, జిల్లా కోశాధికారిగా వి.కోటితో పాటు 13 మంది తోటి నూతన కార్యవర్గం ఎన్నికైయ్యింది. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.పద్మ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చొప్పర జాలన్న, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సిఎస్ సాగర్, తదితరులు పాల్గొన్నారు





## వరద బాధితులకు వెంకట్రావు రూ 25 వేలు విరాళం

**- ఎమ్మెల్యే దామచర్లకు నగదు చెక్కు అందజేత -**

ఒంగోలు, మేజర్‌న్యూస్ :

విజయవాడ వరద బాధితులుకు ఒంగోలు నగరానికి చెందిన పోతినేని వెంకట్రావు రూ 25 వేలు విరాళాన్ని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌కు అందజేశారు. ఆదివారం నగరంలోని ఆయన నివాసంలో కలిసి నగదు చెక్కును అందించారు. విరాళం అందజేయడంపై వెంకట్రావును దామచర్ల అభినందించారు.



## నారకొండలో భక్తుల పూజలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రెడ్డిగారికొత్తపల్లి సమీపంలోని నారాయణస్వామి తపస్సు చేసిన ప్రాంతమైన నారకొండలోని శ్రీధ్యాన నారాయణస్వామి దేవస్థానంలో ఆదివారం భక్తులు విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణస్వామికి ఉదయం దేవస్థానం పూజారి రోశిరెడ్డి, పాశం పెద్దక్క అధ్వర్యంలో పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామివారిని పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికసంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.



## 'తెలుగు సాహిత్యంలో హాస్యం'పై పొన్నూరు ప్రసంగం

ఒంగోలు, మేజర్‌న్యూస్: హాస్యం మానవ జీవితానికి టానిక్‌లా పనిచేస్తుందని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు అన్నారు. చేతన సంగీత సాహిత్య సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో నెల్లూరు టౌన్ హాలులో జరిగిన కార్యక్రమంలో తెలుగు సాహిత్యంలో హాస్యం అన్న అంశంపై ప్రసంగించారు. సభకు కృష్ణపట్నం ఎ.పి. జెన్‌కో డి.ఎస్.పి. కొల్లూరు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. విశిష్ట అతిథులుగా పద్యకళా పరిషత్ అధ్యక్షులు మెట్టు రామచంద్ర ప్రసాద్, వర్ధమాన సమాజం కార్యదర్శి మజ్జిగ ప్రభాకరరెడ్డి పాల్గొన్నారు. భారతీయ భాషల్లో తెలుగు సాహిత్యంలో హాస్యం పండించిన రచయితలు అనేకం మంది ఉన్నారని పొన్నూరు వెంకట శ్రీనివాసులు తెలిపారు. తెలుగు సాహిత్యంలోని అనేక ప్రక్రియలలో హాస్య, వ్యంగ్య కవితలు, పద్యాలు వినిపించారు. హాస్యం వల్ల బిపిలు, షుగర్ లాంటివి మనదరిదాపులకు రావన్నారు. చేతన కార్యదర్శి వై.శేషగిరిశమ్, కార్యవర్గ సభ్యుడు, వీ.ఆర్. కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సుబ్రహ్మణ్యం నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో వక్త శ్రీనివాసులును ఘనంగా సత్కరించారు.

కార్యక్రమంలో ప్రపంచ తెలుగు సమాఖ్య రీజినల్ కోఆర్డినేటర్ నలుబోలు బలరామయ్య నాయుడు, జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు ఎ.జయప్రకాశ్, బాలభవన్ డైరెక్టర్ జి.సుభద్రాదేవి, కవి రాచపాలెం రఘు, వై.విశ్వనాథం, చేజర్ల వినయ, పి.వి.సుబ్రమణ్యం, బృందావనరావు, నారాయణ స్వామి, తదితరులు పాల్గొన్నారు.



## బెల్టుషాపు నిర్వాహకుడు అరెస్ట్ :ఎస్ఐ

కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్న కంభం గ్రామంలో బెల్టు షాపు నిర్వహిస్తున్న ఓ వ్యక్తిని ఎస్ఐ నరసింహారావు అరెస్ట్ చేశారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తి వద్ద నుండి 40 క్వార్టర్ల (180 ఎంఎల్) మద్యం బాటిళ్లు, మూడు 750 ఎంఎల్ బాటిళ్లను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషక్‌కి తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరసింహారావు మాట్లాడుతూ మండల పరిధిలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

